

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

మంగళవారం 29, జూలై 2025 పేజీలు - 8


## నేటి తరానికి జైపాల్ రెడ్డి ఆదర్శనీయులు

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*

స్వర్గీయ నేత, మాజీ కేంద్ర మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్ పి.వి.నరసింహా రావు మార్గ్‌లోని, జైపాల్ రెడ్డి ఘాట్ వద్ద తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " జైపాల్ రెడ్డి నేటి తరానికి ఆదర్శనియులని, ఆయన వివిధ హోదాల్లో పని చేసి ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, సేవతత్వం కలిగిన నేత జైపాల్ రెడ్డిని వివరించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధన కోసం పోరాడరని, అప్పటి నేతలకు ఆయనే మార్గానిర్ధేశకులుగా నిలబడ్డారని చెప్పారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలం అనే పదానికి నిదర్శనం స్వర్గీయ నేత జైపాల్ రెడ్డిని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.




## మోయలేని భారం

**- వెన్ను నొప్పితో బాధపడుతున్న విద్యార్థులు - ఎదుగుదల లేని వైనం**

**- తరచూ భరించలేని నొప్పులతో సతమతం - పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**



*నల్గొండ జిల్లా బ్యూరో*

ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన చిన్నారులు వయసుకు మించిన భారాన్ని మోస్తున్నారు. రెండు మూడు అంతస్తుల్లో తరగతి గదులు ఉండటం...వయసుకు మించిన బరువులు మోయడంతో చిన్న వయసులోనే విద్యార్థులు నడుము నొప్పి బారిన పడుతున్నారు. వెన్ను పూస పై తీవ్ర ప్రభావం చూపడంతోపాటు మజిల్ పెయింట్స్ అధికంగా ఉంటాయని, విటమిన్-డి లోపం కారణంగా అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నారని వైద్య నిపుణులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో అధిక బరువు మోయడంతో కలిగే అనర్ధాలు నివారణలపై ఎవరు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. నల్గొండ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో కేజీ నుండి పీజీ వరకు వేల సంఖ్యలో చిన్నారులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరంతా గాలి దూరని ఇరుకు గదుల్లో ఎత్తైన అంతస్తుభవనాల్లో చదువుకుంటున్నారు. వయసుకు మించిన బరువు కలిగిన బ్యాగులు భుజాలపై ఎత్తుకొని మెట్లు ఎక్కుతున్న చిన్నారులు త్వరగా అనారోగ్యం బారిన పడుతున్నారని డాక్టర్లు పేర్కొంటున్నారు. ఒకవైపు ఒత్తిడి మరోవైపు మెట్లు ఎక్కడంతో చిన్నతనంలోనే నడవడం నొప్పితో అల్లాడుతున్నారు. వృద్ధాప్యంలో వచ్చే వ్యాధులను చిన్నతనంలోనే ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో 50 శాతం మంది కాళ్లు, నడుము నొప్పులతో బాధపడుతున్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. లేత వయసులో చిన్నారులు అధిక పుస్తకాల బరువులతో ఎక్కువ బరువు పడి వెన్ను వంగి (గూని మాదిరిగా) కనిపించే ప్రమాదం లేకపోలేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అడ్డగోలు ధరలకు నోట్ బుక్స్, పెన్సిల్స్ ఆ పాఠశాలలోనే కొనుగోలు చేయాలని నియమాలు పెట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు బింబేలెత్తుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మండల, పట్టణ ప్రాంతాల్లోని ప్రవేట్ పాఠశాలల్లో మోయలేని భారంతో విద్యార్థులు బడులకు వెళ్లకుండా చర్యలు తీసుకొని వారి వయసుకు తగిన విధంగా నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు నాగార్జునసాగర్ డ్యాం గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయనున్న మంత్రులు





నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ జలాశయానికి భారీ వరద మీరు వచ్చి చేరుతుండటంతో సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి అతి చేరువలో దీంతో మంగళవారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ట్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయనున్నట్లు ఎన్ఎస్పి అధికారులు తెలిపారు. ఈ నీటి విడుదల కార్యక్రమానికి భారీ నీటిపారుదల, పౌరసరఫరాల, ఆహార శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల మరియు మైనార్టీ శాఖ మంత్రి, నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రోడ్డు భవనాల, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితోపాటు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి నీటి విడుదల కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఉదయం 10 గంటలకు నాగార్జున సాగర్ డ్యాం నీటి విడుదల కార్యక్రమాన్ని ఎన్ఎస్పి అధికారులు ముహూర్తం ఖరారు చేశారు. కాగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం రాత్రి సమయానికి 584.90 అడుగులుగా ఉంది. నాగార్జునసాగర్ జలాశయానికి శ్రీశైలం ప్రాజెక్టు నుండి 1,47,195 క్యూసెక్కుల భారీ వరదనీరు వచ్చి చేరుతుంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం, కుడి ఎడమ కాలువలకు, విద్యుత్ అవసరాలకు 42 వేల 913 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## స్వర్ణగిరి శ్రీ స్వామివారికి ఘనంగా తిరువీధి ఉత్సవ సేవ

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.



## ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్

వివరాలు 8లో

# గొర్రెల, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలి

## – దయ్యాలు నర్సింహ జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

భువనగిరి జిల్లా బ్యూరో




యాదాద్రి భువనగిరి జిల్లాలో గొర్రెలు, మేకలకు వెంటనే నట్టల నివారణ మందులను పంపిణీ చేయాలని కోరుతూ గొర్ల మేకల పెంపక దారుల సంఘం (జీఎంపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ గతంలో గొర్రెలు, మేకలకు సంవత్సరానికి నాలుగు సార్లు నటల నివారణ మందులు పంపిణీ చేసేదని, ప్రస్తుతం రెండు సంవత్సరాల నుంచి మందులు పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. నట్టాల నివారణ మందులు పంపిణీ చేయకపోవడం వలన గోర్లు, మేకలలో ఎదుగుదల తగ్గుతుందని, వీటితో పాటుగా అమ్మ తల్లి వ్యాధి, కుర్రు వ్యాధి, చిటిక వ్యాధి, సొల్లు వ్యాధి, గాలికుంటు వ్యాధి రోగాలకు పశువుల దవఖానాలలో మందులు అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ వెంటనే స్పందించి నట్టల నివారణ మందులను గొర్ల మేకలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, సహాయ కార్యదర్శి నారీ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు గుండమోని ఐలయ్య, క్యాసాని నవీన్, భీమగోని బాలరాజ్, పాక జహంగీర్, దేవనూరి బాలయ్య, ఎల్లంలా వెంకటేష్, గంగాదేవి మల్లేష్, కూకుట్ల రాము, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో

# స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవి

## ప్రత్యేక అధికారి, డి.విజయశ్రీ




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ గ్రూప్ నందు మిగిలి వున్న 35 సీట్స్‌కు బుధవారం వరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవి, కావున వివిధ గ్రామాలకు చెందిన పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోగలరు. ఎక్కువ ఉపాధి అవకాశాలు వున్న, ఇంజినీరింగ్‌లో వుండే ప్రత్యేకించిన ఈ కంప్యూటర్ సైన్స్ కోర్స్‌ను మన పాఠశాలలో ఇంటర్‌లోనే ప్రవేశపెట్టిన అంశం విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం గుర్రంపోడ్‌లో తమ బిడ్డలను జాయిన్ చేయగలరు అని మనవి. హాస్టల్ వసతి కలదు. బోధన నైపుణ్యం కలిగిన బెస్ట్ లెక్చరర్‌లు కలరు. ఉచిత పాఠ్య పుస్తకాలు అందించబడును. విద్యార్థులకు విద్యాభ్యాసానికి అన్ని వసతులు ఏర్పాటు చేసి తమ బిడ్డలుగా చూసుకునే సిబ్బంది కలరు.

# సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు మండల ఆరోగ్యశాఖ అధికారులు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై సోమవారం సిహెచ్‌ఓ చరణ్‌నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని ఉండి అవి కుట్టడం వలన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు సంభవిస్తాయని,అవి ఒకరి నుండి మరొకరికి కుట్టడం ద్వారా వ్యాపింపజేస్తాయని, వర్షాకాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన విరోచనాలు,బంక విరోచనాలు, కలరా వంటి రోగాలు ప్రభలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన,పరిశుభ్రమైన నీటిని త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి రాములు నాయక్, హెచ్‌ఏ లు జ్యోతి, ఆనంద్ గౌడ్, సీతారాం రెడ్డి, ఏఎన్‌ఎం పుష్ప, ఆశాలు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెను పాటించి నాణ్యమైన భోజనం అందించాలి

## ములకలపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ ఎంపీడీవో లింకల గీతారెడ్డి







తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : కేజీబీవీలో విద్యాభ్యాసం నేర్చుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు నాణ్యమైన విద్యను అందజేసి ప్రయోజకులను చేయాలని, అది గురువుల యొక్క బాధ్యత అని, తుర్కపల్లి ఎంపీడీవో లంకెల గీతారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల పరిధిలోని ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో ఆకస్మికంగా సందర్శించి, అంగన్వాడి విద్యార్థులకు పలు రకాల రికార్డుల, రిజిస్టర్లు, పలు రకాల ఆహార పదార్థాలు పరిశీలించారు. పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా రాంపూర్ తండాలో గల కేజీబీవీ హాస్టల్లో సందర్శించి పలు సూచనలు చేశారు. బియ్యాన్ని పరిశీలించి, ప్రతిరోజు మెను ప్రకారం భోజనాన్ని అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా పీహెచ్సీ సబ్ సెంటర్ ను,ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డి.అనిత, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్త తునికి సులోచన, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి రూ.లక్ష అందజేసి

# భక్తిని చాటుకున్న పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊకొండి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీశ్రీశ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణానికి మునుగోడు గ్రామానికి చెందిన కీ॥ శే॥ పాలకూరి ముత్తమ్మ మల్లయ్యల జ్ఞాపకార్థం కుమారుడు కోడలు మునుగోడు గ్రామపంచాయతీ తాజా మాజీ కో-ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు ఆలయములో అమ్మవారి విగ్రహం, పోతురాజు విగ్రహంలతోపాటు గర్భాలయ రాతి సింహద్వారంలకు 1 లక్ష 116 రూపాయలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలగొని సత్యం, పొలగొని సైదులు గౌడ్, నిమ్మల జగాలు, స్వామి, యర్రమాద వెంకన్న, లింగస్వామి, స్వామి, దొడ్డి రవి, నవీన్, స్వామి గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

## పడిదల రవి కుమార్ మాదిగ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలుపర్చాలని కోరుతూ కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి పన్నెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, గత ప్రభుత్వంలో కబరస్తాన్, వైకుంఠదామాల పేరుతో దళితుల వద్ద నుంచి లాక్కున్న అసైన్డ్ భూములకు హక్కులు కల్పించి పట్టాలు ఇవ్వాలని కోరారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు నెలకు రూ.4,000 ఫించన్ ఇవ్వాలని, గతంలో ఎస్సీ కార్పోరేషన్ ఇండస్ట్రీయల్ లోన్ తీసుకున్న దళితులకు సబ్సిడీ వెంటనే విడుదల చేసి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి వారు నిర్ణయించిన యాభైవేలు కాకుండా పది లక్షల రూపాయలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింత సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి బొజ్జ పరశురాములు మాదిగ, మొండికత్తి లింగయ్య, కుందుకూరి నగేష్, వీరబాబు, గోపి, నవీన్, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి నాగమల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని పంతంగి గ్రామంలో శ్రీ పార్వతి నాగమల్లేశ్వర స్వామిఆలయంలోశ్రావణ మాస ప్రత్యేక పూజలలో భాగంగా శ్రావణ మాస మొదటి సొమవారం సందర్భంగా గణపతి పూజ, స్వామి వారికి అభిషేకాలు, అలంకరణ, సహస్రనామ పుష్పార్చన, మంగళనీరాజనం, మంత్రపుష్పం వంటి పూజా కార్యక్రమాలు అర్చకులు బ్రహ్మాచార్య, రాము శర్మ లచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు, రవి చారి, వీరాచారి, సతీష్, పాండు, రవి కుమార్, జంగయ్య, నాగలక్ష్మి, మనొహర్ భక్తులు పాల్గొన్నారు.

సూర్య


# జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల పక్షపాతిగా ఉద్యమాలు నిర్వహించాం

## – సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాజీ లేని ప్రజా ఉద్యమాలతో భారత కమ్యూనిస్టు పార్టీకి యాదాద్రి భువనగిరి జిల్లాలో పూర్వ వైభవం తీసుకురావడానికి గత దశాబ్ద కాలంగా జిల్లా కార్యదర్శిగా నిర్విరామమైన కృషి చేశానని, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు వెల్లడించారు. భువనగిరిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత వాసులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలాదేవి–రామచంద్రారెడ్డి దంపతులు, బొమ్మగాని ధర్మ బిక్షం స్ఫూర్తితో గత పది సంవత్సరాలుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిర్వహించే ఉద్యమాల్లో పెద్ద ఎత్తున ప్రజలను మమేకం చేస్తూ జిల్లాలోని 17 మండలాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కొరకు అనేక శాఖలను ఏర్పాటు చేశానని చెప్పారు. కొత్త జిల్లాల విభజన తర్వాత భువనగిరిలో ఉమ్మడి జిల్లాకు సంబంధించి మూడు జిల్లాలకు కమిటీలు వేసిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. దాదాపు పది సంవత్సరాలపాటు జిల్లా కార్యదర్శిగా పార్టీ బలోపేతం కోసం పని చేయడమే కాకుండా ప్రజలకు ఒక సేవకుడిగా పని చేయడం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లాకు పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యానని, అప్పటికే జిల్లాలో పెండింగ్లో ఉన్న చాలా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాల నిర్వహించి ప్రజలను పోరాటాలలో మమేకం చేయడం వల్ల చాలా మంది భారత కమ్యూనిస్టు పార్టీకి ఉద్యమాలకు ఆకర్షితులయ్యారని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రజా సంఘాలను నిర్మాణం చేయడం వాటిని బలోపేతం చేయడం జిల్లాలోని 17 మండలాల్లో గ్రామ శాఖలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా ఉద్యమాలు పార్టీ నిర్మాణం బలోపేతం ఫలితంగా గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ నుంచి చాలా మంది ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారని వివరించారు. వర్ష ఆధారిత ప్రాంతమైన ఈ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకురావాలని దశాబ్దాల తరబడి ఉద్యమాలు చేసిన ఫలితంగా బస్వాపురం, గంధమల్ల సాగునీటి ప్రాజెక్టులు వచ్చాయన్నారు. తపాస్పల్లి రిజర్వాయర్ నుంచి యాదాద్రి జిల్లాకు రావలసిన నీళ్లను టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేటకు తరలించిన జలదోపిడిపై ఉద్యమాలు నిర్వహించామని, పాలకుల మెడలు వంచి, బునాది గాని, పిల్లాయిపల్లి ధర్మారెడ్డి పల్లి మూసి కాలువల విస్తరణ సాధించామన్నారు. కానీ పాలకుల పట్టింపు లేని తనం, అధికారుల నిర్లక్ష్యం వల్ల కాలువల విస్తరణ పూర్తికానందున ఈ కాలువల విస్తరణ పనులు పూర్తి చేయాలని ఉద్యమాలు చేస్తున్నట్లు చెప్పారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే వరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని తెలిపారు. బస్వాపురం సాగునీటి ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు సరైన పరిహారం ఇవ్వకుండా రైతులను పట్టించుకోని గత పాలకులపై హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేసి వారికి పరిహారం ఇప్పించామన్నారు. జిల్లా కేంద్రంలో 3వేల మందికి ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలని రెవెన్యూ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించిన ఫలితంగా కొంతమందికి ఇంటి స్థలాలు అందాయన్నారు. గంధమల్ల రిజర్వాయర్ పూర్తి కావాలని, రైతాంగానికి సాగునీరు అందించాలని సమరశీల ఉద్యమాలు నిర్వహించినందున, ఇప్పటికీ కొన్ని ఫలితాలు వచ్చిన ఆ ప్రాజెక్టు పూర్తి అయ్యేవరకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని చెప్పారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, వైటిడిఎ పేరిట గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ఎప్పటికప్పుడు ఎండగట్టామని, వైడిడిఏ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించడంలో సఫలీకృతం అయ్యామన్నారు. భువనగిరిలో నిర్వహించిన జిల్లా మూడో మహాసభలో తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని అమలు చేస్తూ ప్రజల పక్షపాతిగా తాము నిలిచామన్నారు. ఈనెల 29న (మంగళవారం) జిల్లా 4వ మహాసభ వలిగొండలో నిర్వహించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. సుమారు 300 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని, ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ చేసిన తర్వాత మహాసభను ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ శాసనసభ పక్ష నేత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకట్ రెడ్డిలు హాజరవుతున్నారు. ఈ మహాసభలో మూసి ప్రక్షాళన, స్థానిక యువతకు ఉపాధి, విద్య, వైద్యం, పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై నిర్వహించాల్సిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు రాజయ్య, అశోక్ మండల కార్యదర్శి లక్ష్మయ్య కౌన్సిల్ సభ్యులు వెంకటేశం పాల్గొన్నారు.

# విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు 8000 కోట్లు విడుదల చేయాలి

## – పల్ల గోర్ల మోడీ రాందేవ్

భువనగిరి జిల్లా బ్యూరో



భువనగిరిలో దద్దరిల్లిన విద్యార్థుల ధర్నా, వేల మంది విద్యార్థులతో మహా ధర్నాను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ బాబు ఆదేశం అనుసారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ స్కాలర్షిప్‌లు, ఫీజు బకాయిలు, హాస్టల్ సొంతభవనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని గవ్వల భరత్ డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ వేలాదిమంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ ప్రభుత్వ కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో, పోలీసులు ఆపడంతో ధర్నా 8000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది అని ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు ఎనిమిది వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి అని, ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి అని, సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలనీ, అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలనీ, మెస్ చార్జీలు పెంచాలనీ, విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలనీ, 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుందనీ అన్నారు. ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలు తప్ప, రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి బాగుపడలేదని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది అని, గ్రూప్1,2,3, పోస్టుల టిఎస్ నుండి టిజికి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లై ఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది అని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది అని ఆర్.కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది అని అన్నారు. రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు. ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు తెలిపారు. ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున ఎంపి ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సత్యనారాయణ, సామాజికవేత బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, అరుణ్ నాయక్, నల్ల గుణవర్ధన్, చిల్లర రాకేష్, సందీప్, నగేష్ యాదవ్, గిరిధర్, లోకేష్, తరుణ్ తేజ్, శిరీష మనీ పాల్గొన్నారు.

# మోడల్‌స్కూల్లో స్పాట్ అడ్మిషన్మన్లు సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల పిఎంశ్రీ మోడల్ ,జూనియర్ కళాశాలలో 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు ఉన్నాయని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జంపాల ప్రసన్నకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో చేరే బాలుకు హస్టల్ వసతి కలదని,బాలికలకు డే స్కాలర్స్ సీట్లు కలనవి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు డే స్కాలర్ సీట్లు కలని ఆమె తెలిపారు.

# సింగిల్‌బెడ్ రూం ఇల్లు ఇప్పించాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన భూక్య నరసింహా అనే దివ్యాంగుడు గత 9 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నానని జీవనోపాధి కోసం సమోసాలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటున్నానని సోమవారం ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు. తన పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర నీటిపారుదల ,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టణ పరిధిలో గల ఫణిగిరి రామస్వామిగుట్ట వద్ద సింగిల్ బెడ్‌రూం ఇప్పించాలని వేడుకున్నాడు.

# కార్మికుల వేలిముద్రల పరిశీలన



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వివిధ రైస్ మిల్లులో పనిచేస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికుల యొక్క వేలిముద్రలను పాపిలాన్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా పరిశీలించినట్లు ఎస్ఐ రవీందర్‌నాయర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఫింగర్ ప్రింట్ పరిశీలించడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని,ప్రజలు అనుమానితులు కనిపిస్తే డయల్ 100 ద్వారా గానీ, నేరుగా పోలీస్‌వారికి సమాచారం అందించాలన్నారు. గంజాయి వాడకం, రవాణా మీద నిఘా ఉంచామని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. 50 గ్రాముల గంజాయి కేసు రిజిస్ట్రర్ చేయడం జరుగుతుందన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండాలి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః డ్రగ్స్, సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని 2వ పట్టణ ఏఎస్సై నరేందర్ రెడ్డి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్‌నేరాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట డిఎస్పీ, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్, ఎస్సైల సూచనల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యాదయ్య, వాసు, రెండవ పట్టణ పోలీసు సిబ్బంది అప్సర్, సైదులు, తరుణ్, కిరణ్, శ్రీను, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున, గురులింగం తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు సమాజం పట్ల తమ బాధ్యతను తెలియ జేశామన్నారు. విద్యార్థులకు సమాజం పట్ల తమ కర్తవ్యాన్ని తెలియజేస్తూ ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీధర్, విద్య, సుజిత, విజయకృష్ణ, రమ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ముందు బారాస నాయకుల ధర్నా



అక్రమ కల్తీ మద్యం తయారు చేసేవారిని అమ్మేవారిని అదేవిధంగా గంజాయి అమ్మేవారిని నియోజకవర్గంలో బెల్ట్ షాపులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం కోదాడ పట్టణం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ ఎక్సైజ్, ప్రొహిబిషన్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ ఇటీవల హుజూర్‌నగర్ నియోజకవర్గం రామాపురంలో పట్టుబడిన అక్రమ కల్తీ మద్యం కోదాడలో పలు వైన్స్ షాపులలో విక్రయించారని, వాటిపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఆ వైన్స్ షాపుల లైసెన్సులు రద్దు చేయకుండా, వైన్స్ షాప్ లైసెన్సు దారులపై ఎటువంటి కేసులు కట్టకుండా వదిలేశారని ఆయన విమర్శించారు. అంతేకాక కోదాడ పట్టణంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలిశాయని, ఏసందు చూసినా, గుడి, బడి, మసీదు, చర్చ్ అనేది తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ బెల్టు షాపులు నడుపుతూ అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా 24 గంటలు అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారని ఆయన అన్నారు. అంతేకాక ఇతర రాష్ట్రాల నుండి గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పట్టణంలో యువతకు అమ్ముతున్నారని అట్టి గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అనంతరం ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, సంపెట ఉపేందర్ గౌడ్, జానీఆర్ట్స్, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య గౌడ్, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరీఫ్, షేక్ అబ్దుల్ అలీమ్, షేక్ నిస్సార్, షేక్ బడేమియా, కర్ల నరసయ్య, గంధం శ్రీను, కలకొండ వెంకటనారాయణ, కుదుముల సైదులు, షేక్ నాగుల్ మీరా, షేక్ ఖాజా, షేక్ ఆసిఫ్, గొర్రెముచ్చు రవికుమార్, చీమ సోమేష్, ముష్వ గోపాలకృష్ణ యాదవ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

### రామన్నపేట–పెద్దకాపర్తి

## బీటీ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయాలి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట నుండి పెద్దకాపర్తి వరకు ఉన్న గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న బిటి రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ ప్రజలతో రోడ్డుపై నిరసన తెలిపి అనంతరం ఆర్అండ్‌బి డిఈ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం డిఈ సురేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ప్రధానమైన రహదారి గుంతల మయంగా మారడంతో రాత్రి వేళల్లో లోతైన గుంతల మధ్య ద్విచక్ర వాహనాలు పడి ప్రమాదాలు జరుగుతున్నయాని, ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించిన చలనం లేకుండా పోతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడవద్దని, వెంటనే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించాలని, నూతన రోడ్డును కూడా నిర్మించాలని, వారు అన్నారు. స్పందించిన డిఈ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తాత్కాలిక మరమ్మత్తులు చేస్తామని రోడ్డు వెడల్పు కోసం ఇప్పటికే ప్రతిపాదన పంపామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు నాయకులు ఎర్ర కాటమయ్య, బాలగోని నరసింహ, గోపగోని సహదేవ, పొట్లచెరువు నాగయ్య, శనగండ వెంకటేశ్వర్లు, ఎర్ర రామలింగం, గుజుల సంజీవరెడ్డి, గుణగంటి మల్లేశం, గోలి అంజయ్య, చానకొండ రామచంద్రం, జల్లెల మల్లేశం, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి స్వామి, బాత్క బిక్షం, బత్క మారయ్య, తీర్పాల మల్లయ్య, ఆకిటి సత్తయ్య, కల్లూరి మల్లేశం, ఎర్ర సత్తయ్య, ఎర్ర అలివేలు తదితరులు పాల్గొన్నారు.



## మారేపల్లిలో కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన సదస్సు





హాలియా, మేజర్‌న్యూస్ : తేదీ: 27.07.2025 సాయంత్రం మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా, ఎస్సై సాయి ప్రశాంత్ విల్లేజ్ పోలీస్ ఆఫీసర్ హెచ్‌సి 2123 ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ మారేపల్లి గ్రామం, అనుముల మండలంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు శాంతి భద్రత పరిరక్షణపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు గంజాయి తీసుకోవడం వల్ల బానిసై యువకులు దారి తప్పి తప్పులు చేయడం జరుగుతున్నది. ఆరోగ్యం చెడిపోవడం జరుగుతుంది. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ సరళమైన భాషలో సూచనలు ఇచ్చారు. ప్రజల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెంపొందించేలా, ప్రజా సహకారం కలిగించేలా చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ నాయకులు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల అందరికీ ఇందిరమ్మ ఇల్లు



హాలియా, మేజర్‌న్యూస్ : నిరుపేదలైన అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అనుమల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో దశల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ప్రెసిడెంట్ ఆర్డర్లను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రియాజ్, నాయకులు అలుగుల బ్రహ్మారెడ్డి, అలుగుల చిన్న వెంకటరెడ్డి, అలుగుల రమణారెడ్డి, సజ్జల రఘుపతి రెడ్డి, కోట నాగిరెడ్డి, ఉడుతూరి ప్రభాకర్ రెడ్డి, కృష్ణమాచారి, నాగయ్య, బూడిద ఏసు, గార్లపాటి శేఖర్, గోవర్ధన్, కనకరాజు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## రద్దీగా ఏర్పడే ట్రాఫిక్ పై స్పందించిన పురపాలక పరిశీలనాధికారి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా తగు చర్యలు తీసుకొవాలని పురపాలక పరిశీలనాధికారి జీ వెంకట్రాం రెడ్డి ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా ఆయన పట్టణ కేంద్రంలోని ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంత సమస్యపై సోమవారం స్పందించారు. సర్వీస్ రోడ్లపై ఇరువైపుల వాహనాలను విచ్చలవిడిగా పెట్టి వెళ్తున్నారని ఇట్టి సమస్యపై పోలీస్‌లతో చర్చించారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపిడిఓ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్న పేట పట్టణంలోనిజంగాల కాలనీలో, ఇందిరమ్మ ఇడ్లను, సోమవారం ఎంపిడిఓ, ఆవుల రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయా లని, ఎంపిడిఓ, ఆవుల రాములు, గృహ నిర్మాణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింహ రావు అన్నారు. లబ్దిదారులతో మాట్లాడి, త్వరగా నిర్మించు కోవాలని, ఎంపిడిఓ, రాములు, అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహార కిట్ల పంపిణీ



కనగల్, మేజర్‌న్యూస్ : టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా సోమవారం కనగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి గ్రస్తులకు కనగల్ పిహెచ్ సి ఆర్థిక సహకారంతో, జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, కనగల్ వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ, కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేయరోగులకు మందులతో పాటు పోషికారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, టీవీ సూపర్వైజర్లు, హెచ్ఈఓలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఇఓ





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలంలో సోమవారం జిల్లా విద్యా శాఖ అధికారి బొల్లారం బిక్షపతి మండలంలోని కస్తూర్బా ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది. విద్యార్థులతో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మంచి ప్రావీణ్యం పొందేటట్లు ఉపాధ్యాయులు పనిచేయాలని తెలియజేశారు. కిచెన్ రూమ్‌లోని ఆహార సామాగ్రిని పరిశీలించడం జరిగింది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా వాటర్ శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. విద్యార్థులకు వేడివేడి ఆహార పదార్థాలు అందించాలని సూచించారు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పార్వతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి దళిత కుటుంబాన్ని ఆదుకోవాలి

## - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రతి దళిత కుటుంబానికి అభయ హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు విడుదల చేసి ఆదుకోవాలని, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బూషి మహేష్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రాన్ని సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు వెంటనే అమలు చేసి దళిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. కబ్రిస్తాన్ వైకుంఠధామాల పేరుతో దళితుల వద్ద నుండి లాక్కున్న అసైన్డ్ భూముల కు హక్కును కల్పించి పట్టాలను ఇవ్వాలని,డప్పు చెప్పు మృత్తిదారులకు 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 10 లక్షల రూపాయలు వరకు పెంచాలని, గతంలో ఎస్సీ కార్పొరేషన్ ఇండస్ట్రియల్ లోన్లు తీసుకున్న లబ్ధిదారులకు సబ్సిడీ వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేలా ప్రభుత్వం చొరవ చూపాలని,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఉపయోగించి ప్రతి దళిత వాడను అభివృద్ధి చేయాలని కోరనైనది. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్లను విద్య హక్కు చట్టం ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ, యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగళ్ల రమేష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్ల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు ఇటికాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొట్ల అనిల్, కలకుంట్ల రమేష్, బైరపాక సురేష్, మోత్కుపల్లి రవి, ముదుగుల రాములు, బోగారం మురళి, పెరుమళ్ళ కిషన్, బొట్ల మహేష్, బొట్ల పరశురాం పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగి చేతిలో బీసీ గురుకుల పాఠశాల ?




నందికొండ, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాలలో ప్రభుత్వానికి విరుద్ధంగా రిటైర్డ్ ఉద్యోగస్తుడు కొనసాగింపు. ఒక ప్రక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన రిటైర్డ్ ఉద్యోగస్తులను తొలగిస్తూ ఉంటే ప్రభుత్వానికి విరుద్ధంగా నాగార్జునసాగర్ గురుకుల బీసీ పాఠశాలలో కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థి చేత పైరవీరు చేయించుకుంటూ కీలక స్థానాన్ని కాపాడుకుంటూ వస్తున్నాడు. రెగ్యులర్ ఉద్యోగస్తులు ఉన్నా కూడా అతనికే ప్రాధాన్యత ఇవ్వడం, ఇతనికి యాజమాన్యం తోడవడంతో ఇతర ఉద్యోగస్తులను ఇబ్బందికి గురి చేస్తున్నాడు. పాఠశాలకు స్టేషనరీ సామాను సంబంధించిన ఖాళీ బిల్లులను తెచ్చే గెస్ట్ ఉపాధ్యాయుడికి ఇతని అండదండలు ఉండడం గమనార్హం. కావున ప్రజాప్రతినిధులు మరియు అధికారులు స్పందించి ప్రభుత్వ ఖాజానాను కాపాడవలసిందిగా కోరుచున్నాము.

# ఘనంగా గంగుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, పున్న జగన్ మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, పూస బాల నరసయ్య, గంపల రామచంద్రారెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి,గోదాసు పృద్వి రాజ్, ఎండి రెహాన్, మదూరు జ్యోతి,వనం చంద్రశేఖర్, గుత్తా నర్సిరెడ్డి, పెద్దగోని వెంకటేశం,ఎండి అక్రమ్, కడమంచి సంధ్య,కక్కిరేణి విజయ్ కూమార్, గురజాల అంజిరెడ్డి, ఎండి నాసర్, బొడ్డు సురేందర్ రావు,చలమల్ల లింగారెడ్డి, గోదాసు శ్రీమన్నారాయణ,కొండ శేఖర్, మేడి రాములు, సుక్క శ్రావణ్, ఎడ్ల సురేందర్ రెడ్డి,సాల్వేరు లింగం,కోట సుధాకర్, కూనూరు క్రిష్ణా, ఎర్ర శేఖర్, గార్డసు సురేష్, నోముల చిరంజీవి, గొలుసుల ప్రసాద్,బొంత మల్లేష్,కొమ్ము శేఖర్, నోముల ప్రవీణ్, నోముల విష్ణు, గురుకు శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి పుట్టినరోజు



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పల్లివాడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల స్కూల్ పిల్లలకు. షూస్. టై. బెల్ట్స్. జివిఆర్ ఆర్ యువసేన, ఆద్వరంలో పంపిణి చేశారు. ఆనంతరం చౌటుప్పల్ లోని అమ్మ ననా ఆశ్రమంలో ఆన్నధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ కడ మంచి సంధ్య స్వామి, మాజీ సర్పంచ్ కడారి సత్తయ్య, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల మల్లేష్, నాగులంచ నరేష్, బొంగు కుమార్, కర్రే స్వామి మేడి మల్లేష్ దండిగా అంజయ్య కళ్లెం ఉపేందర్ కళ్లెం వినయ్ నాంపల్లి కిరణ్, భాష. తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ పంపిణి పర్యవేక్షించిన ఎంపిడిఓ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట సబ్ పోస్ట్ ఆఫీస్‌లో చేయూత పెన్షన్స్ పేస్ ముఖం గుర్తింపు పద్ధతి ద్వారా పెన్షన్స్ పంపినిని, ఎంపీడీఓ, ఆవుల రాములు, పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఆన్‌లైన్ సిఓఆర్డినేటర్ అంజయ్య, పోస్టల్ సిబ్బంది, ఎస్‌పిఎం మనోహర్, మతిన్ పాల్గొన్నారు.

# నకిలీ ఓట్లు తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం



దామరచర్ల, మేజర్‌న్యూస్ : కొందరు ఆంధ్ర వాళ్ళు స్థానికులమని నకిలీ సర్టిఫికెట్ల ద్వారా ఓటర్ లిస్టులో దొంగ ఓట్లను నమోదు చేసుకొని గత పది సంవత్సరాల నుండి ఎన్నికల్లో ప్రభావం చూపిస్తున్నారని ఇట్టి వారిని ఓటర్ లిస్ట్ నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం గత పది సంవత్సరాలుగా కొందరు ఆంధ్ర కుటుంబాల సభ్యులు అక్కడ ఆంధ్ర తెలంగాణలో రెండు చోట్ల ఓట్లను వినియోగించుకుంటున్న వారిని తెలంగాణ ఓటర్ లిస్ట్‌లో పక్కాగా పరిశీలించి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో దామరచర్ల తాహసిల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో జరిగే ప్రతి ఎన్నికల్లోను దామరచర్ల మండలంలో ఆంధ్ర ఓటర్లు దామరచర్లలోను మిర్యాలగూడలో ప్రభావం చూపిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్ర బార్డర్‌కు దామరచర్ల దగ్గర కావడంతో జీవనోపాధి నిమిత్తం వచ్చిన ఆంధ్రవారు ఇక్కడ కొంతమంది నాయకులు ద్వారా నకిలీ సర్టిఫికెట్ల ద్వారా ఓటర్ లిస్టులో పేరు నమోదు చేయించుకుని ఇక్కడ చలామణి అవుతున్నారని అన్నారు. వాస్తవ అవాస్తవాలను పక్కాగా పరిశీలించాలని ఆంధ్ర ఓటర్ లిస్టులో పేరు తొలగించిన సమాచారం ఆధారంగానే ఇక్కడ స్థానిక నివాసం ఆధారంగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు ఏర్పాటుకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ఆంధ్రవారు దొంగ ఓట్లను నమోదు చేసుకునేందుకు మరో మారు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఏది ఏమైనాపటికి సంబంధిత రెవెన్యూ అధికారులు ఆంధ్ర వారికి ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసేముందు ఒకటికి పది సార్లు పక్కాగా పరిశీలన జరిపి ఆంధ్రాలో ఓటు హక్కు లేని వారికి మాత్రమే ఓటు హక్కును కల్పించాలని పేర్కొన్నారు. స్థానికులమని చెప్పిన ప్రతి ఆంధ్ర వారికి ఓటు హక్కు కల్పించడం ద్వారా దామరచర్ల మిర్యాలగూడ స్థానికులకు అన్యాయం జరుగుతుందని రానున్న ఎన్నికలు సజావుగా సాగకుండా సమస్యలు తల ఎత్తే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య, రాములు, సులేమాన్ దర్శనం వినయ్, గద్దల ధనుష్, సుజాత, మల్లమ్మ, సైదానాయక్, లక్ష్మారెడ్డి, సైదులు, రమేష్, శ్రీధర్ బాబు తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో అవగాహన సదస్సు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో భాగంగా లీగల్ టీమ్ సభ్యులు కొక సబిత, కానుగంటి శ్రీశైలం, బత్తుల గణేష్‌లు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి రమ్య సమక్షంలో విద్యార్థులకి విద్యాహక్కు చట్టం, గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, చెడు వ్యసనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ముఖాముఖిగా విద్యార్థులకి కల్పించే భోజన సదుపాయము తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకి న్యాయ సేవా అధికార సంస్థ ఉపయోగం, వినియోగం గురించి తెలియచేశారు. సమస్యలు ఉంటే లీగల్ టీమ్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సుజాత, రమ్య, గాంధీలక్ష్మి, జ్యోతి, శ్రీదేవి, ప్రియాంక, మహేశ్వరి, లక్ష్మీదేవి, లక్ష్మిబాయి, వసుంధర, మౌనిక, పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.



# రామాలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సోమవారం ఆండాళ్ తిరునక్షత్రం సందర్భంగా గోదాదేవి పుట్టిన రోజు పురస్కరించుకుని గోదాదేవి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, పుష్పార్చన,తిరుప్పావై పారాయణం, నివేదన నీరాజన మంత్రపుష్పము వంటి పూజలు నిర్వహించారు. సాయంత్రం విష్ణుసహస్రనామస్తోత్ర పారాయ ణం,గుడిసేవ, అమ్మవారికి సహస్త్రనా మార్చన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి,కోట సూర్య ప్రకాష్‌రావు, కాంతయ్య,పశ్య పిచ్చమ్మ, భారతమ్మ, వెన్నె పద్మ,పొనుగుబాటి లక్ష్మి, స్థానాచార్యులు ముదుంబై దామోదర చార్యులు, ఎంవిన్ చార్యులు,ఆలయ అర్చకులు నరగిరినాధుని రంగభట్టాచార్యులు, భాస్కరాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

**శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు**

పట్టణంలో గల శ్రీపార్వతీ భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, పుష్పార్చన, నివేదన నిరాజన మంత్ర పుష్పములు,తీర్థప్రసాదం వినయోగం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, కీతా మల్లిఖార్జున్, ఆలయ అర్చకులు రెంటాల శ్రీనివాసశర్మ, రంజిత్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై ప్రజలకి అవగాహన కల్పించాలి

## ప్రజావాణిలో 146 దరఖాస్తులు

## ప్రజావాణి అర్జీలు వేగవంతంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : సీజనల్ వ్యాధులపై ప్రజలకి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాలలో, వార్డులలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేయాలన్నారు.

***ప్రజావాణి అర్జీలకి అధిక ప్రాధాన్యతనివ్వాలి...***

ప్రజావాణి అర్జీలకి అధిక ప్రాధాన్యతనివ్వాలని ప్రతి అర్జీకి సంబంధించి ఖచ్చితమైన సమాధానంతో కూడిన కాపీని అర్జీదారునికి పంపాలని తెలిపారు. అలా చేయకపోతే ప్రజలు ఒకే సమస్యకి మరల దరఖాస్తులు చేయడం జరుగుతుందని చెప్పారు.

***ప్రజావాణిలో 146 దరఖాస్తులు..***

ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి 107 దరఖాస్తులు, పంచాయితీరాజ్ శాఖకి 11 దరఖాస్తులు, మున్సిపల్ కమీషనర్లకి 9 దరఖాస్తులు, ఇతర శాఖలకి సంబంధించి 19 దరఖాస్తులు మొత్తం 146 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చినట్లు తెలిపారు. వాటిని పరిష్కరించుటకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిసిఓ పద్మ, డిఎస్ఓ మోహన్‌బాబు, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శ్రీనివాస్ నాయక్, శంకర్, జగదీశ్వర రెడ్డి, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డి, సుపరింటిండెంట్లు సాయిగౌడ్, సంతోష్ కిరణ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ ఆయకట్టు ప్రాంతంలో జోరుగా కొనసాగుతున్న వరినాట్లు

## – బోర్లు, బావుల కింద కొనసాగుతున్న వరినాట్లు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : సాగర్ ఆయకట్టు ప్రాంతంలో వరినాట్లు జోరుగా కొనసాగుతున్నాయి.ప్రభుత్వం సాగర్ ఎడమ కాల్వ నీటిని విడుదల చేసినప్పటికి నీరు ఖమ్మం జిల్లాకు తరలిపోతున్నాయి.ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలో పలు గ్రామాల రైతులు వరినాట్లు వేస్తున్నారు. ప్రతిరోజు చిరుజల్లులు పడుతుండటంతో రైతులకు ఉపయోగకరంగా ఉన్నాయి.బావుల్లో, బోర్లలో నీటినిల్వలు పెరగంతో రైతులు వరినాట్లు కొనసాగిస్తున్నారు. వర్షాలు సకాలంలో రావడంతో పాటు జలాశయాలు ముందుగానే నిండిపోవడంతో రైతులు వరినాట్లు వేస్తున్నారు.సకాలంలో వర్షాలు పడుతుండటం పట్ల రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవడం వలన వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా నిధులు విడుదల చేయడం విదితమే. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. వెంటనే జిల్లాలోని అన్ని మేజర్లకు సాగునీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

# మట్టి శివలింగానికి రుద్రాభిషేకం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: స్థానిక శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా మట్టి శివలింగానికి రుద్రాభిషేకం, సహస్త్రనామార్చన, బిల్వపత్ర పూజ కార్యక్ర మాన్ని ఆలయ అర్చకులు ఆశీస్ వేదమంత్రోత్సవాలతో భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.శ్రావణ మాసంలో నిత్యం శివపూజ చేయడం వలన విశేష ఫలితం భక్తులకు లభిస్తుందన్నారు. శివుడికి అభిషేకం ప్రీతిపాత్ర మైనదన్నారు.పవిత్ర శ్రావణ మాసంలో నిర్వహించడం వలన భక్తులకు శుభం చేకూరుతుందన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, పులిజాల వెంకటరమణ,వీర బోయిన వీరయ్య, మన్నెం దుర్గారావు, చిన్నపల్లి శ్రీను, ఉప్పల లక్ష్మారెడ్డి, శావయ్య,భక్తులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం బలైపోయిన నిండు ప్రాణం



చింతలపాలెం,మేజర్‌న్యూస్‌: మండలంలోని నక్కగూడెం గ్రామానికి చెందిన బాణోతు నాగరాజు అనేక యువకుడు సోమవారం చేపల వేట కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయిన ఘటన కలకలం రేపుతోంది.జూలై,ఆగస్టు నెలల్లో చేపల పెంపక కాలం ఉండటంఒతో రాష్ట్ర మత్స్యశాఖ వేటపై నిషేధం విధించినప్పటికి ఆయా నిబంధనలను పటిష్టంగా అమలు చేయడంతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. రెండు రోజుల క్రితమే జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులనాయక్ చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరించిన సంబంధిత జీవోను అధికారులు ఆ హెచ్చరికను అమలు చేయక పోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. హెచ్చరించిన అధికారి వేటకు వెళ్లొద్దని చెప్పిన నిర్లక్ష్యం చేసిన వహించి వేటకు వెళ్తున్న వారిపై ఎలాంటి లైసెన్స్ చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు.ఈ ఘటనలో ప్రాణం కోల్పోయిన నాగరాజు కుటుంబ దుఖంలో మునిగిపోయింది. ప్రభుత్వ నిబంధనలు ఉన్నా వాటిని అమలు చేయించకపోతే ఇక మాకెవరు న్యాయం చెబుతారు అని శోకసంద్రంలో ఉన్న బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది.

# చదువుకున్న పాఠశాలకి సేవ చేయటం అదృష్టం : జిల్లా కలెక్టర్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని జీవితంలో స్థిరపడి చదువుకున్న పాఠశాలకి సేవ చేయటం అదృష్టమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. సోమవారం చివ్వెంల మండలం కొండలరాయినిగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని జీవితంలో స్థిరపడిన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు మండల ప్రాథమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు షూ, టీషర్ట్స్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేసి మాట్లాడారు. జీవితంలో స్థిరపడి మాతృభూమికి సేవ చేయటం అభినందనీయమన్నారు. ఇలా చేయటం ద్వారా ప్రభుత్వ విద్యార్థులని ప్రోత్సహించినట్లు ఉంటుందని, మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలకి చేరుకుంటారని తెలిపారు. 2వ తరగతికి చెందిన వినయ్ కలెక్టర్ అడిగిన ప్రశ్నలకి ఇంగ్లీష్‌లో సమాధానం చెప్పారు. 5వ తరగతికి చెందిన శ్రీనిధి ని తెలుగు చదివించగా స్పష్టంగా చదవటంతో కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. అంగన్‌వాడీ కేంద్రం సందర్శించి పిల్లలతో ముచ్చటించారు. గర్భిణీలు, బాలింతల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్క నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రకాష్‌రావు, ఎంఈఓ కళారాణి, హెడ్‌మాస్టర్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు జానకమ్మ, నాగరాణి, ఆర్‌ఐలు శ్రీనివాస్, శ్రావణి, పంచాయితీ కార్యదర్శి అశోక్, అంగన్‌వాడీ టీచర్ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని పాటిమట్లలోని శ్రీ లక్ష్మినరసింహ ఫంక్షన్‌హాల్లో ఈ నెల 30న జరిగే ఉమ్మడి మోత్కూర్ మండల బిఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయ వంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అంజయ్య, నాయకులు దేవగ్గిరి, గూడెం పరమేష్, గజ్జెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# లింగోజిగూడెం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన పురపాలక్ పరిశీలనాధికారి

చౌటుప్పల్, మేజర్ న్యూస్: 100 రోజుల కార్యచరణ ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిదిలోని లిగోజిగూడెంప్రభుత్వ పాఠశాలను పురపాలక పరిశీలనాధికారి జీ వెంకట్రాంరెడ్డి సోమవారం పరిశీలించారు. ఆయన పాఠశాలలోని వంట గదిని, మధ్యహ్న భోజన పథకం శైలిని పరిశీలించి సరైన భోజనాన్ని అందించాలి తెలిపారు. శౌచాలయాలను పరిశీలిస్తు పిల్లలు ఆనారొగ్యనికి గురి కాకుండా వాటిని శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకొవాలని సూచించారు. పాఠశాల ఆవరణంలో పర్యవరణం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రతి వ్యక్తి 30 మొక్కలు నాటాలన్నారు. పర్యవరణాన్ని రక్షించాలని పాఠశాల ఆవరణంలో మొక్క నాటారు. అనంతరం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు. కర్యక్రమంలో వార్డు అధికారి నాగరాజు, హనుమాన్ ప్రసాద్, పర్యవరణ ఇంజనీర్ రేణు కుమార్, అంజయ్య పాల్గోన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల పట్టణ ప్రణాళిక కార్యక్రమం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: మున్సిపాలిటి పరిధిలోని వందరోజు ప్రణాళిక కార్యక్రమం సోమవారం 57వ రోజుకు చేరుకుంది. మున్సిపాలిటి పరిధిలోని 12వ వార్డులోని వెంకట్రామథియేటర్ ఏరియాలో తడిచెత్త,పొడి చెత్త, ఇంటిలో వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేసుకోవడం గురించి మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడేను డ్రై డేగా పాటించాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. వనమహోత్సవంలో భాగంగా 5,14 వార్డుల్లో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, ప్రజాప్రతినిధులు, ఎస్‌జీహెచ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య రణభేరీని విజయవంతం చేయాలి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: ఆగస్టు 3వ తేదీన హైదరాబాద్‌లో జర గనున్న ఆర్యవైశ్య రణభేరీ సభకు ఆర్యవైశ్యులు తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో జరిగిన ఆర్యవైశ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉంటూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధన కోసం ఆర్యవైశ్య రాజకీయ రణబే రి సభకు ప్రతి గ్రామం నుండి ఆర్యవైశ్యులు తరలివచ్చి ఆర్యవైశ్యుల సత్తా చాటి చెప్పాలన్నారు.అనంతరం ఆయన ఆర్యవైశ్యులతో కలసి రణభేరి బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.జనాభా ధామాషా ప్రకారం ఆర్యవైశ్యులకు సీట్లు కేటాయించాలని కోరారు.కార్యక్రమంలో గరిణె శ్రీధర్, నూనె నాగన్న, ఓరుగంటి పురుషోత్తం,తాటికొండ లక్ష్మణ్, పైడిమర్రి నరసింహారావు, గెల్లి సతీష్, వీరమల్ల రమేష్,శ్రీరంగం ప్రసాద్,రత్నాకర్,బూరుగు శంకర్, పబ్బతి సురేష్,ఓరుగంటి వీరస్వామి,ఈగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హెచ్‌ఎం బట్టు మధు అన్నారు.సోమవారం స్థానిక పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, చెట్లను పరిరక్షించానలి, విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచేందుకు,ఆహ్లాదకర వాతావరణం విద్యార్థుల్లో మెరుగైన ఆలోచనలకు దోహదపడుతుందన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్‌ఖాన్, జానకిరాములు,శౌరి,వెంకటేశ్వరరావు, మాధవి, నాగమణి, వెంకటరెడ్డి, యాదగిరి,రామ్మూర్తి, బాలు, శ్రీనివాసరావు, నగేష్, లాల్‌సాహెబ్, సరస్వతీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బేటీబచావో బేటీపడావో కార్యక్రమం పై విద్యార్థినులకు అవగాహన




గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల నందు ఎస్‌వో శైలజ అధ్యక్షతన మహిళా శిశు సంక్షేమశాఖలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో బేటీ బచావో పడావో కార్యక్రమంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో పథకం బాలికల సంక్షేమం,చదువుల కోసం కేంద్ర ప్రభుత్వం 2015లో ఏర్పాటు చేసిన పథకమన్నారు. బాలికలకు చదువు యొక్క విశిష్ఠత, జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలన్నారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ గురించి వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్,ఎమ్‌టిఎస్ భవ్యశ్రీ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి



మోటకొండూర్, మేజర్‌న్యూస్ : గర్భిణీ స్త్రీలు పౌష్టిక, సమతుల్య ఆహారం తీసుకోవాలని రోటరీ క్లబ్ ఎమరాల్డ్ డైరెక్టర్ నిహారిక కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ, వ్యవస్థాపకులు రోటరో క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎమరాల్డ్ అధ్యక్షుడు బొట్ల సంపత్ సౌజన్యంతో గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించి, వారికి న్యూట్రిషన్ కిట్లు అందజేసి ఆమె మాట్లాడారు. కడుపులో బిడ్డ పరిపూర్ణంగా ఎదగాలంటే తీసుకోవల్సిన జాగ్రత్తలతోపాటు, డాక్టర్ సలహాలు, సూచనలను పాటించాలన్నారు. మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, సంస్థ సభ్యులు, గర్భిణీలు పాల్గొన్నారు.

# విద్యుత్, జల సంబందిత ఉద్యోగులతో సమావేశం

## – విద్యుత్ నీటి కొరత పై చర్చించిన జీ వెంకట్రాం రెడ్డి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్‌: విద్యుత్,జల సంబందిత ఉద్యోగులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు సమస్యను పరిష్కరించాలని చౌటుప్పల్ పురపాలక పరిశీలనాదికారి జి వెంకట్రాంరెడ్డి తెలిపారు. పట్టణ కేంద్రంలోని పురపాలక పరిధిలో ఎదురవుతున్న నీటి సమస్య ఎక్కువ కావడంతో సోమవారం పురపాలక కార్యలయంలో విద్యుత్, జల సంబందిత ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మాట్లాడుతూ.. వార్డులలో వీది దీపాలు కొన్ని చోట్ల వెలుగుతుండటం, నీటి కొరత సమస్య ఎక్కువగా ఉంటుందని తెలియడంతో విద్యుత్, జల సంబందిత ఉద్యోగులతో చర్చించారు. కార్మికులు అందరు సక్రమంగా పనులల్లో నిమగ్నం కావాలని అన్నారు. పని పట్ల కార్మికులు శ్రద్ధ వహించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్, జల సంబందిత ఉద్యోగులు పాల్గోన్నారు.

# వైభవంగా శ్రీ ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య దేవాలయంలో అత్యంత వైభవముగా నిర్వహించుచున్న శ్రీ ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవ ములలో భాగంగా సోమవారం సాయంకాలము శ్రీ స్వామివారి సేవతో పాటుగా అమ్మవారి సేవను కూడా పొరపాటు గావించారు. ఈ సేవలో ప్రబంధ సేవాకా లాన్ని అధ్యాపకులు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారిని ముఖమంటపములో వేంచేపు చేసి ప్రత్యేక ఆరాధన గావించి విశేష భోగములతో నివేదించి పెరియ శాత్మురైతో, అమ్మవారి యొక్క తనియతో ఉత్సవాన్ని పరిసమాప్తి చేయడం జరి గింది. దేవస్థాన కార్యనిర్వాణాధికారి సూచనల మేరకు ఈ తిరునక్షత్ర మహోత్స వము ఆలయ వంశపరంపర చైర్మన్, ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అధ్యాపకులు అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు.

# గంజాయి విక్రయిస్తే చర్యలు తప్పవు

## – గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్ మరో ఇద్దరు పరారీ

## – 100 గ్రాముల గంజాయి, స్కూటీ స్వాధీనం

## పెన్‌పహాడ్ ఎస్‌ఐ గోపికృష్ణ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గంజాయి సేవించిన, విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని ఎస్‌ఐ గోపికృష్ణ హెచ్చరించారు.మండల పరిధిలోని అనంతారం క్రాస్ రోడ్ వద్ద సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా స్కూటీపై వచ్చిన ముగ్గురు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోతుండగా అందులో ఒకరైన కొంచెం సాయి గణేష్‌ని పట్టుబడి చేసి అతని వద్ద నుంచి 100 గ్రాముల గంజాయి మరియు స్కూటీని స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయబడినదని ఎస్సై గోపికృష్ణ తెలిపారు. శాంతినగర్‌కు చెందిన పవన్, అమరుగాని లోకేష్ పారిపోయారని తెలిపారు. ఈ ముగ్గురు గంజాయికి అలవాటు పడి తరచూ సేవిస్తుండేవారని, వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు వద్ద గంజాయి తీసుకొని వచ్చి కావలసిన వారికి విక్రయిస్తుండేవారిని ఆయన తెలిపారు.

# ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధింపులకు గురి చేసిన ఘటనలో నిందితునికి 3 సంవత్సరాల 6 నెలలు జైలు శిక్ష, జరిమాన

## – జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన గిరిక అనిల్ తండ్రి యాదయ్య అను వ్యక్తి, మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నాడని బాధిత బాలిక తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి కోర్ట్‌లో ఛార్జ్ సీట్ దాఖలు సమర్పించగా వాదోపవాదల అనంతరం కోర్టు, అత్యాచారం, ఫోక్సో కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టు 3 సంవత్సరాల 6 నెలల జైలు 5000/- జరిమాన విధించడం జరిగిందని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, యస్.ఐ నాగభూషణ్ రావు, ప్రస్తుతం నాంపల్లి సీఐ రాజు, యస్.ఐ రామ్మూర్తి చింతపల్లి పీఎస్, కృషి చేసిన ప్రతి ఒక్కరిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్గొండ జిల్లా బ్యూరో



ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ విపత్తు నిర్వహణకు సంబంధించి ఆయా శాఖలు వారి కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే సంబంధిత ఫిర్యాదు దారుకి తెలియ జేయాలని, డివిజన్, మండల గ్రామస్థాయిలో సైతం ఇదేవిధంగా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. కాగా ఈ సోమవారం 130 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 61, రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి. స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# బదిలీపై వెళుతున్న ఏపీఎంకు సన్మానం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండల కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో తొమ్మిది సంవత్సరముల ఆరు నెలల నుండి విధులు నిర్వహిస్తున్న ధరావత్ అజయ్ నాయక్ బదిలీపై గరిడేపల్లి మండలానికి వెళ్లిన సందర్భంగా మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మంజుల ఆధ్వర్యంలో, మండల వివో ఏల సంఘం అధ్యక్షులు దూత శ్రీను ఆధ్వర్యంలో, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ఆఫీస్ సిబ్బంది ఏపీఓ రవి ఆధ్వర్యంలో పూలమాలలతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీఎం అజయ్ నాయక్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరముల నుండి వివిధ గ్రామాల పొదుపు సంగాల అధ్యక్షురాలు, వివోఏల, సహకారంతో మండలంలో అన్ని గ్రామాలలో తన వంతుగా పొదుపు సంఘాల లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందించామని విధి నిర్వహణలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రవి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మంజుల, వివోఏ మండల అధ్యక్షుడు దూత శ్రీను, సీసీలు పద్మావతి, శైలజ, స్వరూప, ఆశ, ఈసీ మహేష్, టిఏ ఏక స్వామి, టిఏ అనూష, రామ్ కుమార్, జి.వెంకటేశ్వర్లు, ఎస్.బుచ్చన్న, సరోజ, వీవోఏలు పాల్గొన్నారు.

# తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు

కనగల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన కనగల్లు శ్రీ భూనీల సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం తృతీయ వార్షికోత్సక బ్రహ్మోత్సవాలు నిర్వహించినట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త బుసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రమా ఆలయ బ్రహ్మోత్సవ కమిటీ చైర్మన్ చిట్ల లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ 30 బుధవారం శ్రావణ షష్టి, రాత్రి పల్లకి సేవ, 31న మహా పూర్ణాహుతి, సాయంత్రం ఏడు గంటలకు శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తుల తిరువీధి ఊరేగింపు, గురువారం తిరు కళ్యాణం అనంతరం స్వామివారి సన్నిధిలో వేద ఆశీర్వచనం గురువారం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు యాదాద్రి శ్రీలక్ష్మీ నారసింహ స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హెూమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు, వివిధ రకాల పూలతో బిల్వ పత్రాలతో, ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. అనంతరం స్వామి వారిని భక్తులకు దర్శింపచేశారు. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 13,28,316.

## ఆగస్టు 2న మండల కేంద్రంలో జరిగే

# సదస్సును జయప్రదం చేయండి

నూతనకల్, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగంలో కల్పించబడిన జీవించే హక్కును, భావ ప్రకటన స్వేచ్ఛలను మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో హరించి వేస్తుందని,ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆదివాసీల హక్కుల పోరాట సంఘీభావ వేదిక జిల్లా కన్వీనర్ ఎల్.భద్రయ్య,ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ చింతరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఆదివాసీల హక్కులను కాపాడాలని, ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఆగస్టు 2న మండల కేంద్రంలోనీ సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగే సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ ఆ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధహక్కులను అమలు చేయకుండా,వివక్షత పూరితంగా వివిధ వర్గ ప్రజలపై నిరంకుషత్వంగా వ్యవహరిస్తు అణిచివేస్తుందని అన్నారు.ప్రజల సంపదను, వనరులను క్రమక్రమంగా కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పడానికి కుట్రపూరితంగా ఆపరేషన్ కగార్ ను అమలు చేస్తూ వ్యవహరిస్తున్నారని, దీనికోసం అడవిలోని ఆదివాసీలను గెంటివేసి అటవీ సంపదను దోచుకోనున్నారని, నంబాల కేశవరావు హత్య జరిగిన మరసటి రోజున ఆదానికి 2500 ఎకరాల అటవి భూమిని అప్ప చెప్పారని విమర్శించారు. ఆదివాసీల హక్కుల కోసం వాళ్ళ జీవితాల భద్రత, మెరుగుదల కోసం రాజకీయ పోరాటాలు చేస్తున్న మావోయిస్టులను డెడ్ లైన్ పెట్టి చంపుతామని హెచ్చరించడం రాజ్యాంగానికి విరుద్ధమని దుయ్యబట్టారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన పాలకులు హరించడం అన్యాయం అన్నారు.తక్షణమే మావోయిస్టులపై, ఆదివాసులపై యుద్ధాన్ని ఆపాలని వారితో శాంతి చర్చలు జరపాలని కోరారు. ఆగస్టు 2న జరిగే సదస్సు లో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థులు, మేధావులు, కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి తోట్ల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు మాధవరెడ్డి, సిపిఐ ( ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు దేశోజు మధు, పి ఎస్ యు నాయకులు ఆవుల నాగరాజు, ఎం వెంకటరెడ్డి సిపిఐ నాయకులు బి. వెంకటేశ్వర్లు, డప్పు రామన్న తిరుమలెస్,గడ్డం శ్రీను, రవి, ఏఐ పీకేఎస్ జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంటువ్యాధులు, విష జ్వరాలబారి నుండి ప్రజారోగ్యాన్ని రక్షించండి

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : వ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్న వాటి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ ఆరోపించారు. సోమవారం లింగాల గ్రామంలో సిపిఎం, సిఐటియు ముఖ్య కార్యకర్తల సమా వేశం లో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ప్రతి ఇంట్లోఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు. అంటూ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని హెల్త్ సెంటర్లో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అన్ని గ్రామాల లోవైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచారా వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. డ్రైనేజీ రోడ్ల నిర్మాణం లేక గుంతలు వుడపకపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాల మూలంగా గుంతలలో నీరు చేరడంతో వాహనదారులు, పాదాచార్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటలో మురికి నీరు చేరడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. తక్షణమే పనులను వేగవంతం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి రణపంగబుచ్చి రాములు, రణపంగ అనీలు లోడంగి మధు. హమాలి కార్మికులు. భవన నిర్మాణ కార్మికులు. చింత ముత్తయ్య, మామిడి శీను, సైదులు, ఎడవెల్లి సైదులు, కోటయ్య పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ ఏజెన్సీ పై ఫిర్యాదు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ భారత్ గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ వినియోగదారులకు డోర్ డెలివరీ చేయకుండా బిల్లుపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భారత్ గ్యాస్ ఏజెన్సీ డోర్ డెలివరీ కాంట్రాక్టర్ డోర్ డెలివరీ చేయకుండా గోదాం వద్ద గాని, ప్రధాన కూడలి వద్ద సిలిండర్లు సరఫరా చేస్తూ బిల్లుపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. హెూటల్స్, వెల్డింగ్ ఖార్ఖానాలో బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్లను అధిక ధరకు అమ్ముతూ సిలిండర్ల కృత్రిమ కొరతను సృష్టిస్తూ గ్యాస్ వినియోగదారులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై గతంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన మామూళ్ల మత్తులో వారు డోర్ డెలివరీ కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు స్పందించక పోయినట్లయితే గ్యాస్ వినియోగదారుల నుండి జిల్లా, రాష్ట్ర అధికారులకు నేరుగా ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

